www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 19 సెప్టెంబర్ 2024
5
వైఎస్ఆర్

ఘనంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి- ఒంటిమిట్ట

శ్రీ కోదండరామ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా తిరుమల, తిరుపతి దేవస్థానం అధికారులు సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవంకు ఉభయ దారులు స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించి ఆలయ అర్చకులు వేద పండితులు శాస్త్రయుక్తముగా వేద మంత్రాలతో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కల్యాణోత్సవమునకు ఉభయదారులు, వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఇఒ. మహోత్సవానికి ఒంటిమిట్ట తహశీల్దార్ ఎవి రమణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టిటిడి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

కౌలు రైతులకు ఊరట!

- 10 వేల మందికి గుర్తింపు కార్డులు
- రబీ నుంచి పంపిణీ చేయాలని ఆదేశం
- మండల వ్యవసాయ అధికారులకు బాధ్యత
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

జిల్లాలోని కౌలు రైతులకు ఊరట లభించనుంది. బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో కౌలురైతులకు గుర్తింపుకార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. జిల్లాలోని సుమారు 40 వేల మంది కౌలు రైతులకు గుర్తింపు లభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపింది. రెవెన్యూ అధికారుల స్థానంలో నుంచి మండల వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రతిఏటా కౌలురైతులకు గుర్తింపు కార్డులు లభించకపోవడంతో వ్యవసాయ రుణాల లభ్యతకు వేలాది మంది కౌలు రైతులకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. మంత్రివర్గం ఈఏడాది రబీ నుంచి కౌలురైతులకు గుర్తింపుకార్డులు అందజేయాలని నిర్ణయించింది.

జిల్లాలో 40 వేల మంది కౌలురైతులు ఉన్నట్లు అంచనా. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యవసాయ 10 వేల మంది కౌలురైతుల్లో 7,132 మందికి గుర్తింపుకార్డులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈలెక్కన జిల్లాలో నాలుగింట ఒక వంతు కౌలు రైతులకు సైతం గుర్తింపుకార్డులు అందని పరిస్థితి కనిపిస్తోంది. తాజా కేబినెట్ భేటీలో కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని నిర్ణ యించిన నేపథ్యంలో కౌలురైతులకు వ్యవసాయ రుణాల అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగిసిన నేపథ్యంలో రబీ సీజన్ సమయానికి కొత్త గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని ఆదేశించింది. కడప జిల్లాలోని 36 మండలాల, అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలకు చెందిన వ్యవ సాయ అధికారులు సుమారు 43 వేల మంది కౌలురైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేయాల్సి ఉంది. రెవెన్యూ అధికారుల నుంచి మండల వ్యవసాయ అధికారులకు గుర్తింపు కార్డుల పంపిణీ బాధ్యతలు దఖలు పడిన నేపథ్యంలో ఆచరణలో ఎంతమంది కౌలురై తులకు గుర్తింపుకార్డులు లభించనున్నాయో వేచిచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చెత్త నుండి సంపద సృష్టించాలి : కలెక్టర్

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-అట్లూరు

చెత్త నుంచి సంపద సృష్టించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులను కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. బుధవారం అట్లూరు మండలంలోని తహశీల్దార్, ఎంపిడిఒ, పిహెచ్‌సి, ఎస్‌డబ్ల్యూపిసి, గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి మండలానికి సంబంధించి ఐదు ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ జరిగిన స్థలాలను విచారణ చేసి వాటికి సంబంధించిన ఆర్ఎస్ఆర్, 1బి అడంగల్, ఇసిల రిపోర్ట్స్‌ను రెండు రోజుల్లో రిపోర్టు తయారుచేసి నివేదించాలని డిప్యూటీ తహశీల్దారును ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయంలోని రూములను పరిశీలించారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌పై ఉన్న స్టిక్కర్లను తొలగించి, పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని ఆదేశించారు. ఎన్ఆర్ఇజిఎస్‌లో మంజూరైన పనులపై ఆరా తీశారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించి ప్రజలకు సేవలు ఏ విధంగా అందుతున్నాయో అన్న అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉచిత ఇసుక పంపిణీకి సంబంధించిన పోస్టర్లను సచివాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పిహెచ్‌సిని పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్స్, నర్సులు, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. ఈ కేంద్రంలో జరుగుతున్న ఒపి, డెలివరీలు అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి సిబ్బంది నెలకు సుమారు 5 డెలివరీలు జరుగుతున్నాయని తెలుపగా కలెక్టర్ 10 వరకు ప్రాథమిక కేంద్రంలోని జరిగే విధంగా సేవలందించాలని ఆదేశించారు. మందులు అందుబాటులో ఉన్నాయా అన్న అంశాలపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు మరింత మెరుగుపడాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని మెడికల్ సిబ్బందని ఆదేశించారు. గ్రామపంచాయతీ లోని చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, విస్తరణ అధికారి, గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ గార్డు అందరూ సమన్వయంతో తడి చెత్త నుండి వర్మీ కంపోస్ట్‌ను బ్రాండ్‌గా తయారుచేసి ఆర్‌బికెల ద్వారా రైతులకు అమ్మే విధంగా ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని మోడల్‌గా తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఇక్కడి వనరులను ఉపయోగించి ఆదాయాన్ని సమకూర్చే మార్గాలను అన్వేషించాలన్నారు. ఖాళీ స్థలంలో కూరగాయల, ఆకుకూరలు వంటివి పండించి సంపద సృష్టించాలన్నారు. పొడి చెత్త, తడి చెత్తను వేరే చేసే విధంగా డబ్బాలను ఉపయోగించాలని ప్రజలకు అలవాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి మండలంలోని శాంతి భద్రతలపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పెండింగ్ కేసుల, దొంగతనాలు వంటి వివిధ అంశాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాళీ స్థలాలను పరిశీలించి రెవెన్యూ జనరేట్ చేసే విధంగా ఆలోచించాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అట్లూరు ఎంపిడిఒ సుజాతమ్మ, డిప్యూటీ తహశీల్దార్ రవి శంకర్, గ్రామ సర్పంచ్ సుబ్బరాయుడు, విస్తరణ అధికారి శివప్రసాద్, సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం

- టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులోనే హామీలన్నీ ఒకొక్కటి అమలు చేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాయత్రీ టవర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పేదల పొట్టకొట్టి అన్న క్యాంటిన్లను రద్దు చేశారని తెలిపారు. అన్న క్యాంటిన్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరిగి ప్రారంభించారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఒకటి రెండు నెలలో ప్రారంభించి, నాలుగేళ్లలో పూర్తి చేస్తారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు వాడుకోవడానికి వెసులుబాటు అవుతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేశారని విమర్శించారు. పారదర్శకంగా ప్రతిఒక్కరికి ఇసుక అందేవిధంగా కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిందని పేర్కొన్నారు. మద్యంలో కమీషన్లు తీసుకుని పేద ప్రజల రక్తాన్ని పీల్చి ఇష్టమైన మద్యం బ్రాండ్‌లు తెచ్చారని తెలిపారు. పరిశ్రమలు రాష్ట్రానికి రావడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీ జీతాలు వేయడం, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ చేస్తూ ఉన్నారని చెప్పారు. హైడ్రా తరహా చట్టాన్ని ఎపిలో కూడా తీసుకువస్తున్నారని తెలిపారు. వైసిపి భూ దోపిడీ బయటపడుతుందని చెప్పారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-కలసపాడు

విద్యార్థులు మానసిక ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెర్సీ మాలిని అన్నారు. బుధవారం స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ మండల స్థాయిలో అన్ని పాఠశాలలకు జరిపించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులను పిలిపించి సమీక్ష సమావేశాన్ని ఎస్‌జిఎఫ్ మండల కో-ఆర్డినేటర్ సుమన్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండల కో-ఆర్డినేటర్ సుమన్ మాట్లాడుతూ 19, 20వ తేదీలలో బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో అథ్లెటిక్స్, అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. మొదటిరోజు వాలీబాల్, కబడ్డీ, కోకో, క్రీడలు అండర్ 14, బాలికల విభాగం, మరియు బాలురుఅండర్ 17 బాలికలు, బాలురకు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ రవి కుమార్, రవి చంద్రుడు, రమాదేవి, వాణీ, కోమల మేరి, ప్రసాద్‌రావు, ఖాసింవలి, ప్రభాకర్ పాల్గొన్నారు.

బుగ్గవంకలో డ్రోన్లతో ఫాగింగ్

ప్రజాశక్తి-కడప అర్బన్

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలకు నగరపాలక సంస్థ సిబ్బంది శ్రీకారం చుట్టారు. నాగరాజుపేటలోని బుగ్గవంక పరిసర ప్రాంతాల్లో ఆధునిక సంకేతికతతో డ్రోన్ ఫ్లయర్స్ సహాయంతో ఫాగింగ్ ఆయిల్ పిచికారీ తోపాటు ఆయిల్ బాల్స్ చల్లడం, మురికిని తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో కెఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్లు భరత్, రవీంద్ర, శానిటరీ ఇంజినీరింగ్ అసిస్టెంట్స్, శానిటరీ వర్కర్లు, పాల్గొన్నారు.

వైవీయూ ప్రొఫెసర్లకు ప్రపంచ స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించారు. ప్రపంచ పరిశోధకుల జాబితా మొదటి రెండు శాతంతో వీరు నిలిచారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఎల్సేవియర్ సహకారంతో రూపొందించిన ప్రముఖ సైంటిస్టుల జాబితా-2024లో నిలిచి వైవీయూ ఖ్యాతిని ప్రపంచంలో నిలిపారు. ప్రత్యేక గుర్తింపును పొందారు. పరిశోధనలో శ్రేష్ఠత, సహకారం గుర్తింపుగా ఈ జాబితా రూపకల్పన చేశారు. పరిశోధకుల జాబితాను రెండు కేటగిరీలుగా విభజించారు. మొదటి కేటగిరి సైన్స్‌లో సైంటిస్ట్ గా ప్రవేశించినప్పటి నుంచి ఇప్పటి వరకు వారు చేసిన పరిశోధనలు, రెండవ కేటగిరి జరుగుతున్న సంవత్సరం (సింగిల్ ఇయర్) సైంటిస్టుల పరిశోధనలను తీసుకొని జాబితా తయారు చేశారు. ఈ రెండింటిలోనూ నిలిచారు. వైవీయూ మెటీరియల్స్ సైన్స్ అండ్ నానోటెక్నాలజీలో ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి.శంకర్ వరుసగా నాలుగేళ్లుగా ఈ గుర్తింపు అందుకుంటున్నారు. మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.వీరాంజనేయరెడ్డి బయోటెక్నాలజీ, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో రాసిన పరిశోధన పత్రాలు అత్యంత నాణ్యమైనవిగా గుర్తించారు. రసాయన శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆర్గానిక్ కెమిస్ట్రీలో రాసిన పరిశోధన పత్రాల సైటేషన్స్, హెచ్ ఇండెక్స్‌ను ప్రామాణికంగా తీసుకొని మొదటిసారిగా మొదటి 2 శాతం పరిశోధకుల జాబితాలో నిలిపారు. అద్భుత విజయం సాధించిన ప్రొఫెసర్లను వైవీయూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, ఉప ప్రధాన ఆచార్యులు పి.పద్మ, పలువురు అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వం పునరాలోచించాలి : డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి - బద్వేలు : మెడికల్ సీట్ల విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంసికి మెడికల్ సీట్లు విషయంపై నిర్వహించలేమని లేఖ రాయడం వలన ఎంబిబిఎస్ చేయాలని డాక్టర్లు కావాలనే కల పేద విద్యార్థులకు కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వాస్తే సెల్ఫ్‌ఫైనాన్స్ విధానంను రద్దు చేస్తామని చెప్పి ఆ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ సీట్లు భర్తీ చేయాలనే విధానం వలన పేద విద్యార్థులకు, తమ పిల్లలను డాక్టర్లు చేయాలనే తల్లిదండ్రులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన 50 మెడికల్ సీట్లను నిర్వహించలేమని చెప్పడం వెనుకబడిన రాయలసీమ ప్రాంత విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. విద్యార్థులు ఇప్పటికే లాంగ్ టర్మ్ పేరుతో నీట్‌కు కోచింగ్‌లు తీసుకుంటూ రూ.లక్షలు ఖర్చు చేసుకుంటున్నారన్నారు. ఈ విధానం ప్రయివేటు మెడికల్ కాలేజీలకు లాభదాయకమన్నారు. ఒకవైపు ఇతర రాష్ట్రాలు మెడికల్ కాలేజీలు, సీట్లు అధికంగా కేటాయించమని అడుగుతుంటే కూటమి ప్రభుత్వం వద్దు అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మెడికల్ సీట్లు భర్తీకి చర్యలు చేపట్టాలని వెనక్కి పంపే నిర్ణ యాన్ని పునరాలోచించాలని కోరారు. లక్షల మంది పేద విద్యార్థుల భవి ష్యత్‌తో ముడిపడి వున్న విషయమని,మెడికల్ సీట్ల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్, ఎస్‌కె ఆదిల్, ఉపాధ్యక్షులు ఎస్కె ఫాతిమా, యువరాజ్, సహాయ కార్యదర్శి ఎస్కె ఖలీల్ భాషా, మాపేరా, ట్రెజరర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుంచి ఇసుక రిజిస్ట్రేషన్లు!

- శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ సిద్ధం?
- సాంకేతిక సమస్యలతో అధికారుల ఫీట్లు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో ఇసుక రిజిస్ట్రేషన్లకు సర్వం సిద్ధమైంది. అన్నమయ్య, కడప జిల్లాల మైనింగ్ యంత్రాంగం ఎపి శాండ్ మేనే జ్‌మెంట్ పోర్టల్‌ను సిద్ధం చేసే పనిలో నిగమ్నమయ్యాయి. గురువారం మధ్యాహ్నం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎపి శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఉభయ జిల్లాల మైనింగ్ యంత్రాంగం ఎపి శాండ్ మేనేజ్‌మెంట్ పోర్ట ల్‌ను ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. ఇందులో అన్నమయ్య జిల్లాలో పోర్టల్ ఏర్పాట్లు కొలిక్కి వచ్చినప్పటికీ, కడప జిల్లాలో పోర్టల్ ఏర్పాటు వ్యవహారం రాత్రి ఏడు గంటల వరకు కొలిక్కి రాకపోవడం గమనార్హం. దీనికితోడు కడప, అన్నమయ్య జిల్లాల్లో శాండ్ మేనేజ్ మెంట్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు నెలకొనడంతో మైనింగ్ యంత్రాంగం ఫీట్లు చేస్తోంది. ట్రాన్స్‌పోర్టేషన్ ఎన్‌ఫ్యానల్‌మెంట్ ఎడతెగని వ్యవ హార ంగా మారింది. అన్నమయ్య జిల్లాలో 20 మంది ట్రాన్స్‌పోర్టేషన్లు, కడప జిల్లాలో సుమారు 10 మంది ట్రాన్స్‌పోర్టేషనర్లు అందుబాటులో ఉన్నట్లు సమాచారం. అన్నమయ్య జిల్లాలో రాజంపేట మండలం ఆర్.బుడగుంటపల్లి ఇసుక రీచ్ నుంచి మాత్రమే పోర్టల్ రిజిస్ట్రేషన్ల ద్వారా ఇసుక సరఫరా చేయడానికి అవసరమైన ఏర్పాటు చేసింది. 2.28 లక్షల టన్నుల ఇసుకను సిద్ధం చేయడం గమనార్హం. ఇదే తరహాలో కడప జిల్లాలోని రైల్వేకొండాపురం మండల పరిధిలోని రెండు ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో 40 వేల టన్నుల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. గురువారం మధ్నాహ్నం మూడు గంటల సమయానికి పోర్టల్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలతోపాటు ట్రాన్స్ పోర్టేషన్ ఎంప్యానల్‌మెంట్ సహా ఆన్‌లైన్ ఇసుక సరఫరా వ్యవ హారాన్ని కొలిక్కి తీసుకొచ్చే ప్రయత్నంలో జిల్లా మైనింగ్ అధికార యంత్రాంగం నిమగ్నమై ఉండడం గమనార్హం.

బ్రహ్మసాగర్ లీకేజీలను అరికట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

ప్రజాశక్తి-బ్రహ్మంగారిమఠం

బ్రహ్మసాగర్ రిజర్వాయర్ లీకేజీలను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మసాగర్ రిజర్వాయర్‌ను, తెలుగుగంగల అంతర్భాగంగా నిర్మితమై 40 సంవత్సరాలు దాటిందని చెప్పారు. ఇప్పటి వరకు పంట కాలవలు పూర్తి చేయలేదని తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 17 టిఎంసిలన్నారు. పూర్తి స్థాయి నీటిమట్టాన్ని ఎప్పుడు పెట్టలేదని తెలిపారు. ఒకసారి మాత్రమే 11 టిఎంసిలతో నింపారన్నారు. పూర్తి స్థాయి నీటిమట్టం పెడితే ప్రధాన కట్ట లీకేజీలు తీవ్రంగా బయటపడ్డాయని చెప్పారు. కాంక్రీట్ వాల్ ప్రధాన కట్టకు నిర్మించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నా ఉడతాబత్తిగా లీకేజీలు మరమ్మతులు చేశారని పేర్కొన్నారు. ఇది ఎప్పటికైనా ప్రమాదకరమన్నారు. బ్రహ్మంగారిమఠం జాతీయ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. బ్రహ్మంగారిమఠం నుండి బద్వేల్‌కు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారి నందిపల్లె వరకు డబుల్ రోడ్డు వేయాలని అప్పుడు మాత్రమే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల సౌకర్యం రవాణా బాగుంటుందని గుర్తు చేశారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండు నిర్మాణం కాకపోవటం భక్తులైన ప్రయాణికులకు ఎంత అసౌకర్యం ఉందో ఇప్పటికైనా గుర్తించి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం తక్షణం చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా ఉన్న శ్మశానం ఎకరాలకు ఎకరాలు ఆక్రములకు గురవుతోందని వాటిని తొలగించి ప్రహరీ గోడ నిర్మించాలని తెలిపారు. లేకుంటే నకిలీ పట్టాలు రియల్ ఎస్టేట్ దంతాలు తోడై అవినీతి అధికార ఘనంతో కలిసి శ్మశానం పూర్తిగా దురాక్రమణ గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

- డిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవంలో విజయజ్యోతి

సమావేశంలో మాట్లాడుతున్న విజయజ్యోతి

ప్రజాశక్తి-కడప

జిల్లాలో నాయకులను కార్యకర్తలను, అందరినీ కలుపుకొని ముందుకు పోతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి అన్నారు. బుధవారం డిసిసి కార్యాలయంలో విజయజ్యోతి డిసిసి అధ్యక్షులుగా పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. దేశంలో అతిపెద్ద చరిత్ర గల పార్టీ అని పేర్కొన్నారు. పార్టీకి విధేయురాలిగా పని చేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. డిసిసి అధ్యక్షులుగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, షర్మిల, ఇందుకు సహకరించిన తులసిరెడ్డికి, మిగతా సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ 2029 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి, షర్మిలను ముఖ్యమంత్రిగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. 2026లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. సంవత్సర కాలంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు పాలన పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లుగా ఉందని చెప్పారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారణం సూపర్ సిక్స్ 100 రోజులు కావస్తున్నప్పటికీ సామాజిక పెన్షన్ పథకం తప్ప మరి ఏ పథకం అమలు కాలేదని ధ్వజమెత్తారు. రైతులను, విద్యార్థులను, మహిళలను అందరిని చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. కడప జిల్లాకు చంద్రబాబు నాయుడు అన్యాయం చేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు ఆత్మవిశ్వాసంతో కృషి చేయాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, నగర అధ్యక్షులు ఆఫ్జల్‌ఖాన్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, అల్లా బకాష్, సంఘ సేవకులు సలావుద్దీన్, నాయకులు ధృవకుమార్‌రెడ్డి, బండి సుమంత్, కుళ్లాయప్ప, డాక్టర్ అన్వర్, బండి జకరయ్య, సత్తార్, శ్యామలమ్మ, సిరాజుద్దీన్, పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. విజయజ్యోతిని నాయకులు కార్యకర్తలు శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వచ్ఛ కడప సాధనే లక్ష్యం : కమిషనర్

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ కడప సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని కడప నగర కమిషనర్ నందన్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ తా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా మహావీర్ సర్కిల్ నుండి ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన మారథాన్ ర్యాలీని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. శుభ్రత మీద డ్రైవ్ అందులో బహిరంగ ప్రదేశాలు, రోడ్స్, డ్రైన్స్, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయాలని చెప్పారు. సఫాయి కర్మ చారిలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్, ఎస్ఇ చెన్నకేశవరెడ్డి, ఇఇలు ధనలక్ష్మి, నారాయణ స్వామి, మెప్మా సిఎంఎం హరిప్రసాద్ పాల్గొన్నారు.

శ్యాంసుందర్‌రెడ్డికి వైవీయూ డాక్టరేట్

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగివేమన విశ్వ విద్యాలయం ఆంగ్ల శాఖ పరిశోధకులు సగిలి శ్యాంసుందర్‌రెడ్డికి వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. వైవీయూ అంగ్ల విభాగం ఆచార్యులు పి.పద్మ పర్యవేక్షణలో 'ఎథికల్ క్వాగ్ మెరిస్ ఇన్ ద సెలెక్ట్ ఫిక్షన్ ఆఫ్ అరవింద్ అడిగా: ఎ జర్నీ ఇంటూ మోరల్ టర్మోఇల్' అనే అంశంపై ఈయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డి తెలిపారు. శ్యాంసుందర్‌రెడ్డి రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందిన ఈయనను వైవీయూ విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి, రిజిస్టర్ ఎస్.రఘునాథరెడ్డి, అంగ్లశాఖ ఆచార్యులు పి.పద్మ, విభాగాధిపతి జి.మెర్సీ విజేత, డాక్టర్ జయంత్ కశ్యప్, డాక్టర్ ఎన్.అంకన్న అధ్యాపకులు పి.చిట్టిబాబు, డాక్టర్ వై.హరిబాబు, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

'సుగవాసి' నియామకంపై హర్షం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యంను నియమిస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. జెండా బండ దగ్గర కేక్ కటింగ్ చేసి టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజల్ నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, నాయకులు రమణ, పత్తి సుబ్బరాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ షేక్ షఫీ, రోశయ్య, సుబ్బరాయుడు, గంగిరెడ్డి, వెంకటసుబ్బయ్య,రాజనాల రమేష్, ముద్ద కృష్ణారెడ్డి, ఎంపిటిసి భాష పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఓజోన్‌పొర పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కమలాపురం : ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దచెప్పలిలో ప్రధానోపాధ్యాయులు ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గొడుగు ర్యాలీని ప్రారంభిస్తూ ప్రధానోపాధ్యాయులు భూమాతకు గొడుగు ఓజోన్ పొర దానిని సంరక్షించవలసిన బాధ్యత అందరిదన్నారు. సూర్యుని నుండి వెలువడే అతినీలలోకి కిరణాలను అడ్డుకొని భూమిని రక్షించే సహజ రక్షణ చత్రం ఓజోన్ పొర అని తెలిపారు. కాలుష్యం వల్ల దెబ్బతింటుందని, తద్వారా చర్మవ్యాధులు, కంటి జబ్బులు, క్యాన్సర్లు వస్తాయని తెలిపారు. జీవజాలం మనుగడకు ప్రమా దకరమని అందరూ ఓజోన్ పొరని రక్షించుటకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భం విద్యార్థులకు డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహు మతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఆర్.శ్రీని వాసరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ ప్రసాద్, బాబు, ప్రసన్న లక్ష్మి, ఉపాధ్యా యులు రామచంద్రయ్య, రాజశేఖర్‌రెడ్డి, చదువులబాబు, ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-కడప అర్బన్ : మున్సిపల్ కమిషనర్ నందన్ మార్నింగ్ విజిట్‌లో భాగంగా వైయస్సార్ కాలనీ సమీపంలోని టిడ్కో-2, సరోజినీ నగర్ వద్ద టిడ్కో-1, మామిళ్ళపల్లి లే అవుట్లను బుధవారం ఇంజినీరింగ్, హౌసింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. టిడ్కో-2, టిడ్కో-1 ప్రాంతాల్లో నీటి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని, అందుకు అవసరమైన నీటి బోర్లను వినియోగించుకోవాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. మామిళ్ళపల్లి లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీధుల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు కోసం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. లేఔట్లలో ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు సకాలంలో స్పందించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఇ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ముద్దనూరు

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఈఓపిఆర్డీ వీరభద్రుడు ఆధ్వర్యంలో పిహెచ్‌సి ఆరోగ్య విస్తరణ అధికారి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సచివాలయం 1-2 ఉద్యోగులకు, పంచాయతీ, పారిశుధ్య సిబ్బందికి, కుటుంబాలకు సఫాయ్ సురక్ష శివాయ్ కింద బిపి, షుగర్ పరీక్షలు చేశారు. సఫారీ మిత్ర శివాస్ కార్యక్రమంలో భాగంగా జలుబు, దగ్గు, జ్వరం, వంటి నొప్పులకు చికిత్స చేసి, మందులు అందజేసినట్లు డాక్టర్ శ్రీనివాసరెడ్డి చెప్పారు. అక్టోబర్ 1 వరకు ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నీటి ట్యాంకులు శుభ్రం, ట్రై సైకిళ్ల మరమ్మతులు, శ్రమదానం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈఓపిఆర్డీ తెలిపారు. ప్రభుత్వం ఈనెల 27న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇందిరమ్మ, ముస్కింబి, ఆశా కార్యకర్తలు సుబ్బలక్షుమ్మ, నీలవేణి పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారాన్ని తీసుకోవాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్ నాగ సుభాషిణి పేర్కొన్నారు. బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మారెళ్ళమడక, దళిత వాడ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను నాగ సుభాషిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోషకాహార మాసోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహించి సమతుల్య ఆహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారం తీసుకొనకపోతే రక్త హీనతతో బాధపడే గర్భిణులు తక్కువ బరువు ఉన్న బిడ్డలు జన్మిస్తారని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో బాలికలకు ఐరన్ ఫోలిక్ మాత్రలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ హజీరా బేగం, పంచాయతీ సెక్రెటరీ అరుణ, సర్పంచ్ నరసింహులు, ఎఎన్ఎం నవనీత, అంగన్‌వాడీ వర్కర్లు సౌదామిని, శ్యామల పాల్గొన్నారు.

వేంపల్లె : గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా ఐరన్ మాత్రలతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంఇఒ జాఫర్ సాదిక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత పేర్కొన్నారు. వేంపల్లె అమ్మవారిశాల అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 స్టాలిన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, రిటైర్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేముల : మండలంలోని ఠీలం జుటూరు-2 అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వెయ్యి రోజుల సంరక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు, పంచాయతీ సెక్రెటరీ, ఆశ, ఎఎన్ఎం, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు.

శివాలయంలో రుద్రాభిషేకాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో భాద్రపద పూర్ణిమ సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు నిర్వహించారు. పలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇ. ఆండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకరబాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు వారి శిష్య బృందం కార్యక్రమాలను నిర్వహించారు.

రక్తనమూనాల సేకరణ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని అమ్మగారిపల్లెలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య తెలిపారు. బుధవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమ్మగారిపల్లెలో ఇంటింటా ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త నమూనాలను సేకరించామన్నారు. లార్వా సర్వే చేశామన్నారు. లార్వా ఉన్న ప్రదేశాల్లో అబేట్, దోమల నివారణకు సైఫనోత్రిన్ పిచికారి చేశామన్నారు. నీటిని నిల్వ ఉంచిన వాటిపై మూతలను పెట్టాలని సూచించారు. వాతావరణ మార్పుల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకట రత్నం, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పి నాగభరణి, ఆరోగ్య కార్యకర్తలు యశోదమ్మ, సోమలింగారెడ్డి, ఆశా కార్యకర్త వసుంధర, పంచాయతీ సెక్రటరీ మాబు సుభహన్ పాల్గొన్నారు.

నిర్ణీత ధరలకే ఎరువులు విక్రయించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఎరువుల డీలర్లు ప్రభుత్వం ప్రకటించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి శివమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం కొండాపురం వ్యవసాయ శాఖ అధికారి రామాంజనేయరెడ్డితో కలిసి సింహాద్రిపురం రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. వారిపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత గడ్డి మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట నమోదు చేసుకోవడానికి ఈనెల 23 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఓ మహేంద్ర పాల్గొన్నారు.

నేడు గుండె జబ్బుల నిపుణులు రాక

వేంపల్లె : కడపకు చెందిన గుండె జబ్బుల సంబంధిత ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.శ్రావణ్‌కుమార్ రెడ్డి గురువారం వేంపల్లెకు వస్తున్నట్లు డాక్టర్ షాహీన్ ఒక ప్రకటనలో తెలిపారు. గండి రోడ్డులో ఉన్న డాక్టర్ ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్‌లో డాక్టర్ శ్రావణ్‌కుమార్ రెడ్డి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. గుండె జబ్బులు వ్యాధు లతో బాధపడుతున్న రోగులు వైద్య సేవలు పొందవచ్చని సూచించారు. వేంపల్లె పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలు పరీక్షలు ఉంటాయన్నారు.

క్రైం కార్నర్

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం గ్రామానికి చెందిన కుళ్లాయప్ప(38) అనే వ్యక్తి క్రిమి సంహారక మందు సేవించి మృతి చెందినట్లు ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. కుళ్లాయప్ప ఆల్కహాల్‌కు ఎక్కువగా బానిసయ్యాడని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి పురుగుల మందు తాగాడని పేర్కొన్నారు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

అనుమతి లేదని కేసు నమోదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

శ్రీరామ ఆయిల్ పరిశ్రమలో లైసెన్స్ (అనుమతి) లేకుండా పామాయిల్ తయారీ చేస్తున్నారని కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అందిన సమాచారంతో బుధవారం స్థానిక శ్రీరామ ఆయిల్ పరిశ్రమలో బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత పరిశీలనలో అనుమతులు లేకపోవడంతో నోటీసులు ఇచ్చారని, పామాయిల్ ఇతర ఆయిల్స్ సంబంధించి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ జి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీరామ ఆయిల్ పరిశ్రమలో పామాయిల్ తయారు చేయుటకు ఫుడ్ లైసెన్స్ లేదన్నారు. తూనికలు కొలతల అధికారులు పరిశీలించిన సమయంలో నిబంధనల ప్రకారం ఉండాల్సిన ముద్రలు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు వివరించారు. కల్తీ ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ సీజన్లలో ఎవరైనా అధిక ధరలకు విక్రయించడం, వారికి అనుమతి ఉన్న మేరకే కాకుండా ఎక్కువ స్టాక్ నిలువ చేసుకున్న వారిపై కూడా తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

టెయిలింగ్ పాండ్ వల్లే కష్టాలు

- యుసిఐఎల్ అధికారుల నిర్లక్ష్యమంటూ గ్రామస్తుల ఆగ్రహం

ప్రజాశక్తి - వేముల

మండలంలోని యురేనియం కర్మాగారం నుంచి వెలువడే వ్యర్థ పదార్థాలను పైపులైన్ల ద్వారా కెకె కొట్టాల వద్ద ఉన్న టెయిలింగ్ పాండ్‌కు పంపుతున్నారు. పైపులైన్లు లీకేజీ వల్ల అందులో నుంచి వెళ్లే వ్యర్థ పదార్థాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంత గ్రామాల పంట పొలాల్లోకి వ్యర్థాలు వెళ్లడంతో పంటల సాగుకు వీలుకాదని రైతులు సోమవారం యుసిఐఎల్ అధికారులను అడ్డగించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బుధవారం సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి నాయకుడు శ్రీనాథ్‌రెడ్డి ప్రజా సమస్యలపై తహశీల్దార్ ఇందిరరాణికి వివరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలు రోజు రోజుకూ ఎక్కువ అవుతుండడంతో గ్రామ ప్రజల పరిస్థితిని అధి కారులకు తెలిపారు. ప్రజలు విన్నవించిన సమస్యలపై తహశీల్దార్ స్పందిస్తూ వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఇకమీదట ఇలాంటి సమస్యలు జరగకుండా యుసిఐఎల్ అధికారులకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

లీకవుతున్న పైపులను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఇందిరరాణి

భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపిడిఒ కృష్ణమూర్తి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. విద్యా ర్థులకు భోజనం వడ్డించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పద్మనాభరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ హరికిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వరమ్మ పాల్గొన్నారు.

అన్యాక్రాంత భూములపై విచారణ

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు-జమ్మలమడుగు రహదారిలోని శివాలయం వద్ద చిద్గగనానంద మహర్షికి చెందిన భూములను కొందరు అన్యా క్రాంతం చేసి ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నట్లు మహర్షి పరంపర శిష్యుడు తిమ్మాపురం గ్రామానికి చెందిన బి.చిన్న వీరారెడ్డి ఈ ఏడాది జులై29న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశాడు. విచారణ జరిపి భూ ములను ఆన్‌లైన్ నుండి రద్దు చేయాలని వీరారెడ్డి ఫిర్యాదులో కోరారు. ఆ మేరకు 13 మందికి నోటీసులు జారీ చేసినట్లు తహశీల్దార్ రమా కుమారి తెలిపారు. విచారణ నిమిత్తం బుధవారం 9 మంది హాజరైనట్లు చెప్పారు. అనంతరం సర్వే నెంబర్లు, రికార్డులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

విచారిస్తున్న తహశీల్దార్ రమాకుమారి

నిరసనలో వైద్యులు.. మిగిలిన సిబ్బంది ఎక్కడో..!

ప్రజాశక్తి - చాపాడు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు చికిత్సలు అందించి అవగాహన కల్పించే నాథుడు కరువయ్యారు. ప్రభుత్వ వైద్యులు జీవో నెంబర్ 85కు వ్యతిరేకంగా అయిదు రోజు లుగా నిరసనలో పాల్గొం టు న్నారు. రెండు రోజుల నుంచి పీహెచ్సీకి రాకుండా ధర్నాలో పాల్గొంటున్నారు. దీంతో వైద్యం కోసం పీహెచ్సీకి వచ్చే రోగులకు ఇబ్బందికరంగా మారింది. వైద్యులు నిరసనలో పాల్గొంటుండడంతో పర్యవేక్షించేవారు కరువయ్యారు. ఇదే అదునుగా మిగిలిన వైద్య సిబ్బంది పీహెచ్సీకి రావడం కొంత సమయం వెచ్చించి ఆ తర్వాత వారి సొంత పనులు చేసుకునేందుకు వెళ్లిపోతున్నారు. బుధవారం మధ్యాహ్నం పీహెచ్‌సీని పరిశీలించగా ఒక సూపర్వైజర్, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ తప్ప మిగిలిన సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరు. మధ్యాహ్నం నుంచి వారు ఇంటికి వెళ్లినట్లు సమాచారం. గ్రామాలలో ప్రజలు దగ్గు, జలుబు జ్వరాలతో ఇబ్బందులు పడుతుంటే అవగాహన కల్పించాల్సిన సిబ్బంది ఏ మాత్రం గ్రామాలకు వెళ్లకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లోని విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ చేసే కార్యక్రమం, బుధవారం చిన్నపిల్లలకు బీసీజీ వ్యాక్సిన్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోనట్లు తెలుస్తోంది. ఉదయం పూట మాత్రమే పిహెచ్‌సీకి వచ్చి ఏఎన్ఎంలతో సమాచారాన్ని సేకరించుకొని వారు ఉన్నతాధికారులకు పంపాల్సిన నివేదికలను పంపి చేతులు దులుపుకుంటున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని వైద్య సిబ్బందిని అందు బాటులో ఉంచి రోగులకు ఉపయోగపడేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఉప వైద్య అధికారి శాంతికళ తెలిపారు. బుధవారం స్థానిక మస్టర్ పాయింట్ వద్ద పారిశుధ్య కార్మికులకు పరిశుభ్రతపై కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాంతికళ మాట్లాడుతూ పనులు చేసే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా గాయమైతే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి టిటి ఇంజక్షన్ వేయించుకోవాలన్నారు. పని చేసే సమయంలో చేతికి గ్లౌజ్, మూతికి మాస్క్ ధరించాలన్నారు. అనంతరం చేతులను, కాళ్లను డెటాల్ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ సుపర్‌వైజర్స్ రామమోహన్, సంపత్, శ్రీనివాసులు, ఎఎన్ఎంలు సువర్ణ, కాంతమ్మ, ఆశా కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

గంజాయికి అలవాటైతే జీవితాలు నాశనం

బ్రహ్మంగారిమఠం : గంజాయికి అలవాటైతే జీవితాలు నాశనమవుతాయని మాదక ద్రవ్యశాఖ సిఐ రమణారెడ్డి తెలిపారు. మండలంలో ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గంజాయి సేవించే ప్రాంతాలైన పోలేరమ్మ గుడి, కాశినాయన గుడి, కక్కయ్య మఠంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ గంజాయి సేవిస్తే జరిగే నష్టాలను స్థానికులకు వివరించారు. గంజాయి అమ్మకాలు జరిగితే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాదకద్రవ్య విరోధక శాఖ ఎస్ఐ మురళి, స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ రమణారెడ్డి, సిబ్బంది

ఉపాధ్యాయులు కొత్త విషయాలను తెలుసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలను ఉపయోగించుకొని విద్యార్థులకు మంచి బోధన అందజేయాలని ప్రొద్దుటూరు ఉప విద్యాధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుని వాటిని విద్యార్థులకు తెలపాలన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా సాధన చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ, ప్రధానోపాధ్యాయులు గౌస్‌మోద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు 'విశ్వజ్యోతి' విద్యార్థి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఈ నెల 15న అనంతపురంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థి వి.జయచరణ్ ఎంపికయ్యారని ఆ పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు పరిమళ మాట్లాడుతూ విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఆటల్లోనూ ముందుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, పిఇటిలు సంజీవ్, షాహిన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనికితగ్గ వేతనాలివ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పనికి తగ్గ వేతనం ఇవ్వాలని పట్టణంలోని సర్వజన ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సులు డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా మూడో రోజు బుధవారం వారు ప్లకార్డులతో మోకాళ్లపై నిలుచొని నిరసన వ్యక్తం చేశారు. నర్సులు ఆస్పత్రి ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆస్పత్రిలో పనిచేసే ఎఎన్ఎంలకు తాము వ్యతిరేకం కాదన్నారు. మా హక్కుల కోసం నిరసనలు వ్యక్తం చేస్తున్నామన్నారు. న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే నిరసనలు ఉధృతం చేస్తామన్నారు.

మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న నర్సులు

మద్యం అమ్మితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి - ఖాజీపేట

జాతీయ రహదారి వెంబడి దుకాణాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ మోహన్ హెచ్చరించారు. బుధవారం జాతీయ రహదారి వెంబడి ఉన్న దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి యజమానులను హెచ్చ రించారు. డాబాలు, టీ దుకాణాలకు వచ్చే వారికి మద్యం అమ్ముతున్నట్లు తమకు సమాచారం ఉందని సీఐ

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

I.A.No.404/2022
O.S.No. 486/2019

షేక్ హసీనా, W/o అబ్దుల్ ఖాదర్, ముస్లిం, 49 సంగలు, భర్త పోషణ, డోర్‌నెం.19/201A, ప్రొద్దుటూరు.
...పిటిషనర్/వాది

Vs

ముమ్మెళ్ళగౌరి, W/o మాదవ మదుసూదనుడు, హిందూ, 57 సంగలు, డోర్ నెం.2/855-14, వైఎస్ నగర్, ప్రొద్దుటూరు.
...రెస్పాండెంట్/ప్రతివాది

నోటీసు

పై నెంబరు పిటిషన్‌ను O.S.No.486/2019 నందు పాలించిన డిక్రీ మేరకు ఫైనల్ డిక్రీ కోరుచూ రెస్పాండెంట్/ప్రతివాది అయిన నీ పైన పిటిషనర్/వాది దాఖలు చేసి వున్నాడు. అట్టి పిటిషన్ నందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 21/10/2024వ తేదీన ఉదయం 10.30 గంగలకు స్వయంగా కానీ, లాయరుగారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ: 21/10/2024

//By Order of the Court//
ఎస్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

వేలం ప్రకటన

వైయస్ఆర్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్‌లో ఉన్న శ్రీ కృష్ణ గీతాశ్రమమునకు సంబంధించి 4/672 అనే డోర్ నెంబరు గల ఇండ్లు/రూములు/ బిల్డింగ్‌లను బాడుగకు ఇవ్వడానికి గాను తేది: 26.09.2024 గురువారం మధ్యాహ్నం 3.30 గంగ నుండి శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

సి.శంకర్ బాలాజీ
కార్యనిర్వహణాధికారి,
శ్రీకృష్ణ గీతాశ్రమం.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE: KADAPA.
TRANSFER PETITION NO : 7 2024.
IN
HMOP No 106 OF 2023 on the file of additional senior civil judge, Kadapa.

Chinthakunta Gihari, W/o A Bhanuprakash Reddy, residing at Plot No 11, KPV Subbaiah Paradise, opp to Collectors' Office, Rayachoty Town and Annamayya District. ...Petitioner

Vs

Ankireddy Bhanuprakash Reddy, S/o A Shiva Sankar Reddy, Hindu, aged 30 years, residing at Mythri Lay out, Behind Sachivalayam, Pulivendula Town and YSR Kadapa District.
...Respondent

NOTICE

The above petitioner has been filed the petition under section 24 of CPC to transfer HMOP No 106 OF 2023 on the file of additional senior civil judge, Kadapa, to Senior Civil Judge, Rayachoty of Annamayya District. If you have got any objection, you may appear before this Court at 10-30 A.M. on 04-10-2024 either in person or through an advocate and to file your objections, if any. If you fail to do so the matter will be decided in your absence.

//By Order of the Court//
D RAJASEKHAR REDDY,
Advocate, Kadapa.

మహారాజ శ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
H.M.O.P. No. 56/2023

బిట్వీన్:
బత్తుల (గుల్లి) శ్రీలత . . . Petitioner
అండ్:
బత్తల వాసుదేవరెడ్డి . . . Respondent
టు:
రెస్పాండెంటు: బత్తల వాసుదేవరెడ్డి, తండ్రి వెంకట రమణరెడ్డి, R/o. D.No. 38/113-3-23-1, కురబనగర్, రాయచోటి, కడపజిల్లా.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు Divorce (విడాకులు) నిమిత్తం పిటీషను దాఖలు చేసియున్నారు. కాగా మీరు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని పై కోర్టులో **తే:16-10-2024దీని ఉదయం గం. 10-30 నిగలకు** హాజరుఅయి మీకు ఎట్టి ఆక్షేపణనలు ఉన్ననూ వచ్చి తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటీషను తీర్మానించబడును అని యిందుమూలంగా తెలియజేయడమైనది.

సిహెచ్.సూర్యనారాయణ
అడ్వకేట్, చోడవరం
అనకాపల్లి జిల్లా.
చోడవరం
తే:18-9-24

ముఖ్యమంత్రికి చెక్కును అందజేస్తున్న రాష్ట్ర ఎస్‌టి సెల్ నాయకులు

వరద బాధితులకు ఎస్‌టిలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ఎస్‌టి సెల్ నాయకులు రూ.1.50లక్షలు ఆర్థికసాయం చేశారు. ఆ మేరకు వారు సిఎం చంద్రబాబుకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌టి నాయకులు హనుమంతు నాయక్ మాట్లాడుతూ వరద బాధితులకు తమ సంఘం తరఫున నలుగురం రూ.1.50లక్షల చెక్కును అందజేశామన్నారు. రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు దారు నాయక్ ఇదివరకు రూ.లక్ష ఇవ్వడమే కాక బట్టలను అందజేశారన్నారు. తాను వ్యక్తిగతంగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పిలుపు మేరకు రూ.50 వేలు, నెల్లూరు ఎస్‌టి సెల్ నాయకులు నవీన్, నాయకులు సుబ్బయ్య కలిసి రూ. లక్ష ఇచ్చారన్నారు.

'సూపర్ సిక్స్' అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కూటమి ప్రభుత్వం వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని జమ్మలమడుగు సిఐటియు నాయకులు దాసరి విజయ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో బుధవారం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వాని కంటే మరిన్ని మెరుగైనవి ఇస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి నాయకులు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ప్రజల చేతులల్లో డబ్బులు లేక పెరుగుతున్న నిత్యవసర ధరలను భరించలేక పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. పథకాలన్నీ అటకెక్కించే యోచనలో ఉన్నారేమోనని ఎపి ప్రజలు ఆవేదన చెందు తున్నారన్నారు. ప్రభుత్వాల జెండాలు ఎన్ని మారినా.. రాజకీయ పార్టీల అజెండా మాత్రం ఒక్కటే అది రాష్ట్ర ప్రజలను వంచించడమే అన్నారు. సమావేశంలో భీమ, వెంకటేష్ నాయక్, పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - చక్రాయపేట

వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఆరోగ్యం చేకూరుతుందని ఎంపిడిఒ సోమశేఖర్ సూచించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని సూచించారు. మురుగునీరు రోడ్లపైకి వదలరాదని తెలిపారు. అక్టోబర్ 2వరకు ప్రతిగ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి, క్లీన్ చక్రాయపేటగా మార్చేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజులు, పీడీలు సతీష్, ఓబులేసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లె : పరిసరాల పరిశుభ్రత అనేది దేశ ప్రగతికి పునాది వంటిదని ఎంపిడిఒ సంపతి దివిజా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుండి విద్యార్థులతో సైకిల్ ర్యాలీని ఎంపిడిఓ సంపతి దివిజా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం, అసమతుల్యత, వాతావరణ కాలుష్యం వంటి కారణాలతో దేశం అభివృద్ధిపథంలో సాగలేకపోతున్నట్లు వివరించారు. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో కూడా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

20న వేంపల్లెలో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆట స్థలంలో 38వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ (సబ్ జూనియర్స్) పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కడప జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ తరుపున ఈనెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి క్రీడాకారులు వస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

షాపుల్లో వైద్యం చేస్తున్నారని డిఐ ఆగ్రహం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పలు మందుల షాపుల్లోనే వైద్యం చేస్తున్నారని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (డిఐ) మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని మందుల షాపులపై బుధవారం మాధవి తన బృందంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపుల లైసెన్స్, రికార్డులను పరిశీలించారు. డిఐ దాడులు చేస్తున్న విషయం తెలుసుకున్న పలు మందుల షాపుల వారు మూసేశారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, KADAPA.
G.W.O.P. No. 50 2024.
(In the matter of permission to sell the property of minors viz., Shaik Mehak, aged 12 years and Shaik Zofisha, aged 1 year)

Shaik Mehak, aged 12 years and Shaik Zofisha, aged 1 year, D/o. Late Shaik Mohammed Kaleemullah, Minors, represented by their natural guardian mother namely Shaik Rameeza Begum, W/o. Late Shaik Mohammed Kaleemullah, Muslim, aged 32 years, resident of D.No. 11/608 (Upstairs), Abdul Nabi Street, Kadapa City & District.
...Petitioner

Vs

NIL. ...Respondent

NOTICE

Whereas the petitioner filed the above case praying the Hon'ble Court to the Hon'ble Court may be pleased to permit the guardian mother to sell the petition scheduled property on behalf of the minor for their benefit and for such other relief or reliefs as this Hon'ble Court deems fit in the circumstances of the case. If anyone got any objection, they may appear before the court on 14-10-2024 at 10-30 A.M. either in person or through counsel and file your objection. If you fail to do so, the matters will be decided ex-parte.

SCHEDULE

Kadapa District, Kadapa Urban Sub-District, Kadapa Municipal Corporation area, site of Guduru Village fields in
Sarkar Kushki No. 467/7 an extent of Ac. 0.76 cents or 0.531 Hectors, Sarkar Kushki No. 467/16 an extent of Ac. 0.16 cents or 0.064 Hectors, In these two numbers total an extent of Ac. 0.92 cents or 0.372 Hectors
Sarkar Kushki No. 96/1B an extent of Ac. 11.76 cents pyki 0.33 cents or 0.133 Hectors, in these three numbers total an extent of Ac. 1.25 cents pyki Sy.No. 96/1B, an extent of Ac. 0.33 cents pyki Ac.0.04. 1/2 cents or 0.018 Hectors of site, with the following boundaries:-
East: Paaluru Nagaiah gari bhumi mariyu Teacher Khasim Sab vagairala bhumi
West Siddhavatam Yallappa gari bhumi
North: G- Schedule daakhala lo S.Md. Arifullah gaari vaataku raabadina Ac. 0.11.1/2 cents bhumi
South: J-Schedule daakhala lo S.Md. Asifullah gaari vaataku raabadina Ac. 0.04. 1/2 cents bhumi.
Ea loga Aksharala Naalugunnara centula bhumi.

//By Order of Court//
SYED MUSHTAQ AHMED,
Advocate, Kadapa.
Cell: 9533735023.